GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : మంగళవారం- సెప్టెంబర్ 16-2025 పేజీలు : 4

## పసిడి ప్రియులకు ఊరట

**- తగ్గిన బంగారం ధర.. - ధరలు ఇలా ఉన్నాయి.**



**టి మీడియా, సెప్టెంబర్ 15, ఢిల్లీ బ్యూరో:** .హైదరాబాద్‌లో 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,160ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,11,160 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగార ధర 1,11,290, 22 క్యారెట్ల ధర రూ.1,02,040 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగార ధర 1,11,160, 22 క్యారెట్ల ధర రూ.1,01,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.చెన్నైలో 24క్యారెట్ల బంగారం ధర రూ.1,11,700 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,02,190 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.కోల్‌కతా 24క్యారెట్ల బంగారం ధర రూ.1,11,160 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,01,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.గమనిక.. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు **మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.**

# ఆరోగ్య కేరళ దేశానికే ఆదర్శం

**-రిజిస్ట్రార్ జనరల్ నివేదిక**

**-తల్లి-శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**







**టి మీడియా, సెప్టెంబర్ 15,తిరువనంతపురం:** దేశం అభివృద్ధి మార్గంలో నడుస్తోంది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఆ దేశంలో ప్రతి బిడ్డా జీవించే హక్కుని కాపాడడం. దేశంలో పుట్టిన ప్రతి చిన్నారి ఎదుగుదల పట్ల ప్రభుత్వాలు చూపే శ్రద్ధకి అది కొలమానం. తల్లీబిడ్డా సంరక్షణ కోసం పాలకులు తలపెట్టిన చర్యలు అందులో కీలకం. అయితే ఇది సాధించేందుకు 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశం నేటికీ ఆపసోపాలు పడుతోంది. కానీ ప్రజల అక్షరాస్యత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే కేరళ రాష్ట్రం ఆ మైలురాయిని సునాయాసంగా అధిగమించింది. అక్కడ ఏలుబడిలో ఉన్న వామపక్ష ప్రభుత్వం దశాబ్దాల తరబడి అవలంబించిన ప్రజారోగ్య విధానాలు ఆ లక్ష్యం సాధించేలా చేశాయి. ఈ విజయం ఏ స్థాయిదంటే, అమెరికా వంటి దేశాల శిశుమరణాల రేటుని అధిగమించేంతగా.. ఒక రాష్ట్రం తన దేశ సగటుని మించిపోయేంతలా చేసిన ఆ కృషి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.కేరళ రాష్ట్రం శిశు మరణాల రేటు (ఐఎంఆర్)ని ప్రతి వెయ్యి ప్రసవాలకి, 5కి తగ్గించింది. ఇది అమెరికా(5.6) కంటే తక్కువ. మన దేశ సగటు (25) కంటే ఐదు రెట్లు తక్కువని 2023 సాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(ఎస్ఆర్ఎస్) గణాంకాల నివేదిక తెలిపింది. ఈ రాష్ట్రంలో నవజాత శిశు మరణాల రేటు కూడా 4 కంటే తగ్గింది. దేశ సగటు(18) కంటే ఇది చాలా మెరుగ్గా వుందని నివేదిక పేర్కొంది. అభివృద్ధి చెందిన దేశాల స్థాయిలో కేరళ ఈ విజయం సాధించినట్లు భారత రిజిస్ట్రార్ జనరల్ విడుదల చేసిన నివేదిక కొనియాడింది.సర్వే ప్రకారం భారత శిశు మరణాల రేటు 2013లో 40 ఉంది. 2023లో 25కి తగ్గింది. తల్లీపిల్లల ఆరోగ్యం విషయం అంచనా వేసేందుకు ఈ సూచిక ఎంతో కీలకమైంది. కేరళలో 2021లో ఈ రేటు 6 ఉంటే, 2023 వచ్చేసరికి 5కి తగ్గింది. 'ఇది రాష్ట్ర ఆరోగ్యవిభాగం చేసిన విశిష్ట కృషి వల్లే సాధ్యమైందని కేరళ ఆరోగ్యశాఖా మంత్రి వీణా జార్జ్ అంటున్నారు. ఇంకా ఆమె ఏం చెప్పారంటే..

'2010లో ఐఎంఆర్ సూచిక వద్ద కేరళ 12 దగ్గర నిలబడింది. అప్పటి నుండీ కేరళ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో శిశు మరణాల గణాంకాలు, క్లినికల్ ప్రోటోకాల్స్, గర్భిణీ–నవజాత శిశు సంరక్షణ సేవలని విస్తరించింది. దీంతో క్రమంగా మరణాల రేటు తగ్గుతూ వచ్చింది.ఆస్పత్రులని జాతీయ ప్రమాణాలకు తగినట్లు అప్‌గ్రేడ్ చేశాం. ప్రసవం జరిగే ఆస్పత్రులన్నింటిలోనూ ప్రమాణాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రంలో 16 ఆస్పత్రులు నేషనల్ టార్గెట్ క్వాలిటీ సర్టిఫికెట్లు పొందాయి. ఆరు హాస్పటళ్లు నేషనల్ ముస్కాన్ గుర్తింపుని దక్కించుకున్నాయి. మాతాశిశువుల ఆరోగ్య సంరక్షణ కోసం అనుకూల ఆస్పత్రి పథకాన్ని దేశంలో తొలిసారి కేరళ రాష్ట్రమే అమలుచేసింద'ని వీణా చెప్పారు.కిశోర నోడల్ అధికారి డాక్టర్ అమర్ ఫెట్టల్ ఈ విషయంపై మాట్లాడుతూ 'ఈ పురోగతి సాధించడానికి కిందిస్థాయి ఉద్యోగి నుండి ఎంతో శ్రమించారు. ఈ విజయంలో మహిళల అక్షరాస్యత ముఖ్యపాత్ర పోషిస్తుంది. సరైన టీకాలు, తల్లిపాలు, గర్భ సంరక్షణ, గర్భిణీ సంరక్షణ ఇవన్నీ సజావుగా నిర్వహించాలంటే ప్రతి అమ్మ విద్యావంతురాలై ఉండాలి. ఆ దిశగా ప్రతి అమ్మకి అవగాహన కల్పించేలా ఫీల్డ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, కిందిస్థాయి కార్మికులు మహిళల్లో అక్షరాస్యత పెంచేలా కృషిచేశారు. ఆ తరువాతే శిశు సంరక్షణపై దృష్టి పెట్టారు' అని అమర్ చెప్పారు. ఇంకా ఆయన దీని గురించి మరింత వివరించారు.శిశు సంరక్షణను మూడు దశలుగా విభజించాలి. మొదటి 28 రోజులు అత్యంత కీలక దశ. దీనిని క్రిటికల్ కేర్ అంటాం.

మిగతా 3లో

## బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ ప్రాజెక్టు

**-దీటుగా భారత్ కూడా మెగా డ్యాం**




**టీ మీడియా సెప్టెంబర్ 15 ,అరుణాచల్‌ప్రదేశ్ :** బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టుకు కౌంటర్‌గా భారత్ కూడా మెగా డ్యామ్ పనులకు శ్రీకారం చుట్టింది. చైనా ప్రాజెక్టుపై భారత్, బంగ్లాదేశ్‌లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ బీజింగ్ మొండిగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే చైనాకు దీటుగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని దిబాంగ్ నదిపై మెగా డ్యామ్ నిర్మిస్తోంది. జల విద్యుత్ కేంద్రంతో పాటు డ్రాగన్ విడుదల చేసే వరదను తట్టుకునేలా డ్యామ్ ను నిర్మించనుంది.భారత సరిహద్దుల్లో టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మిస్తున్న నేపథ్యంలో వ్యూహాత్మక భద్రతలో భాగంగా భారత్ కూడా మెగా డ్యాంకు శ్రీకారం చుట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని దిబాంగ్ నదిపై 17వేల కోట్లతో మెగా డ్యాంను నిర్మిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ డ్యాం ద్వారా పెద్ద మొత్తంలో నీటి విడుదల చేసి భారత్‌లో కృత్రిమ వరదలు సృష్టించే ప్రమాదం ఉందని అనుమానాలు ఉన్నాయి. చైనా కుట్రలను తిప్పికొట్టే లక్ష్యంతో భారత్ కూడా అరుణాచల్?లో మెగా డ్యాం నిర్మాణం చేపట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. చైనా విడుదల చేసే వరదను ఈ మెగా డ్యాం ద్వారా మళ్లించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపాయి. 2032 కల్లా ఈ మెగా డ్యాంను అందుబాటులోకి తీసుకొచ్చేలా పనులు సాగుతున్నాయి.

**చైనా ప్రాజెక్టు పూర్తైతే భారత్‌లోని బ్రహ్మపుత్రకు ప్రమాదం**

టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా ఇటీవల భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు

మిగతా 3లో




# రాష్ట్ర మంతా ఎల్ఈడీ వీధి దీపాలు

**-పక్కాగా పర్యవేక్షణ ఉండాలి**

**-ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**



**టీ మీడియా, సెప్టెంబర్ 15,హైదరాబాద్ :**రాష్ట్ర మంతా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభాగాలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్‌బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు . రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.రాష్ట్రంలో అన్ని ఎల్ఈడీ లైట్లను హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ నివేదించింది. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని చెప్పారు. కొత్తగా ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించాలని చెప్పారు.

ఎల్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్‌ల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికిప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందున, సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కిలో ఉల్లి 50 పైసలు

**-దారుణంగా పడిపోయిన ధర**

టి మీడియా, సెప్టెంబర్ 15,కర్నూలు : కర్నూలు మార్కెట్లో ఆదివారం కిలో ఉల్లి ధర 50 పైసలకు పడిపోయింది. వ్యాపారులు క్వింటాలుకు రూ.50 నుంచి రూ.300 మించి కొనలేదు. ఉల్లి ధర ఇంతలా పతనం కావడం కర్నూలు చరిత్రలో ఇదే తొలిసారి. గత సంవత్సరం ఉల్లి పంటకు క్వింటాలుకు సుమారు రూ.6,000 వరకు ధర వచ్చింది. దీంతో, ధర ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఈ ఏడాది సాగు చేశారు. ప్రస్తుత ధర వారికి కన్నీరు తెప్పిస్తోంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పంట కుళ్లిపోతుంది. ఉల్లిని కర్నూలు మార్కెట్‌కు తీసుకెళ్తున్నా కొనేవారు కరువయ్యారు. దీంతో, సరుకును తిరిగి తీసుకెళ్లలేక అక్కడే వదిలి వెళ్లిపోతున్న ఘటనలూ ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాలకు శని, ఆదివారాలు సెలవు ఉన్నప్పటికీ వ్యాపారులు ఉల్లిని కొనుగోలు చేశారు. శనివారం ఎనిమిది క్వింటాళ్లు బహిరంగ వేలం ద్వారా మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్.జయలక్ష్మి కొనుగోలు చేయించారు. ఆదివారం కూడా బహిరంగ వేలం ద్వారా వ్యాపారస్తులు కొన్నారు. అయితే, నాణ్యత లేదనే సాకుతో క్వింటాలును రూ.50 నుండి రూ.300 వరకు మాత్రమే కొనుగోలు చేశారు. దీంతో, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఆటోల్లో ఉల్లిని గ్రామాలకు తీసుకెళ్లి వంద రూపాయలకు ఏడు కిలోల చొప్పున అమ్ముకున్నారు.

# ఆర్‌జేడీ, కాంగ్రెస్ వల్లే బిహార్ నష్టపోయింది

**బిహార్? పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ**



**టి మీడియా, సెప్టెంబర్ 15,పూర్ణియా :** ఆర్?జేడీ, కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన కారణంగా బిహార్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రస్తుతం తాము చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆ రెండుపార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. బిహార్‌లోని పూర్ణియా జిల్లాలో పర్యటించిన ప్రధాని, జాతీయ మఖానా బోర్డుతో పాటు 36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పేదలకు మద్దతివ్వటమే తన మోటో అని ప్రధాని మోదీ తెలిపారు. అందులో భాగంగానే నాలుగు కోట్ల ఇళ్లను పేదలకు నిర్మించి ఇచ్చామని చెప్పారు. మరో మూడు కోట్ల గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు.బిహార్ ప్రజలను కాంగ్రెస్ పార్టీ బీడీలతో పోల్చడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఇది బీహారీలకు అవమానించడమే అవుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఇండియా కూటమికి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అక్రమ ప్రవేశిలకు ఆశ్రయం ఇచ్చిందని ఆరోపించారు. ఎన్?డీఏ ప్రభుత్వం వారిని రాష్ట్రం నుంచి తరిమివేస్తుందని పేర్కొన్నారు. బిహార్? దేశ అభివృద్ధి, భద్రత, రక్షణలో ఎప్పుడూ తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆర్?జేడీ, కాంగ్రెస్ నాయకులు కేవలం తమ కుటుంబాల గురించే ఆలోచిస్తారని మోదీ విమర్శించారు. తాను మాత్రం వికసిత్ భారత్? లక్ష్యంతోనే పని చేస్తానని తెలిపారు.

**చొరబాటుదారులపై మోదీ ఫైర్**

బిహార్?లో ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్?ఐఆర్? ప్రక్రియను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వ్యతిరేకిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. బిహార్ గుర్తింపును కూడా ఆ పార్టీలు నాశనం చేసినట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, ఆర్?జేడీ కలిసి చొరబాటుదారులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. విదేశాల నుంచి వచ్చిన వారి కోసం ఇలాంటి యాత్రలు చేస్తున్నారని అన్నారు. బిహార్? ప్రజలకు ఓ విషయం సరిగ్గా అర్థం చేసుకోవాలనుకుంటున్నాని అన్నారు. చొరబాటుదారులు ఎవరైనా వెళ్లిపోవాల్సిందే, వారని అడ్డుకునే బాధ్యత ఎన్?డీఏకు ఉందని చెప్పారు.

**ప్రధాని మోదీ ఎంతో చేశారు : సీఎం నీతీశ్ కుమార్**

ఇదే ర్యాలీలో ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం, దేశం కోసం ప్రధాని మోదీ ఎంతో కృషి చేశారని అన్నారు. "ప్రధానమంత్రి కొత్త టెర్మినల్ భవనమైన పూర్ణియా విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఇది ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. రూ. 40,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు, శంకుస్థాపన చేశారు. బీజేపీ, జేడీయూ ప్రభుతం మొదట 2005 నవంబర్ 24 ఏర్పాటైంది. అప్పటి నుంచి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తోంది. ఇలాంటి తప్పులు మళ్లీ జరిగే ప్రశ్నే లేదు(మహాకూటమికి తిరిగి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ). బీజేపీ జేడీయూ కలిసి పని చేస్తాయి" అని నీతీశ్ కుమార్ తెలిపారు.



## మూడు రోజులు భారీ వర్షాలు

**- ఎల్లో హెచ్చరికలు జారీ**

**-ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు**

**టి మీడియా, సెప్టెంబర్ 15,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడు రోజులలో ఉరుములు మెరుపులుతో కూడిన వర్షాలు రానున్నాయి. సోమవారం ఉదయం 5.30 గంటలకు బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడిందని హైదరాబాద్? వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదే ప్రాంతంలో ఉపరితల ఆవర్తనంగా కొనసాగుతుందని పేర్కొంది. దీని ప్రభావంతోమూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

**ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు**

ఉమ్మడి అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మెదక్, నిజామాబాద్, రంగారెడ్డితో పాటు పెద్దపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నేడు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీచేసింది.

**భాగ్యనగరాన్ని ముంచెత్తిన వాన**

ఆదివారం కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీవర్షాలు కురిశాయి. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీవర్షం పడింది. గంట పాటు విడవకుండా కుండపోతగా పడ్డ వానతో రహదారులు జలమయమయ్యాయి. గచ్చిబౌలి నుంచి హయత్ నగర్ వరకు అన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్?మెట్?లో అత్యధికంగా 12.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్?లోని ముషీరాబాద్?లో 12.1, మారేడ్?పల్లిలో 9.5, షేక్?పేట్?లో 9.4, హిమాయత్నగర్?లో7.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**బైక్?తో పాటు కొట్టుకుపోయిన యువకుడు**

నగరంలోని ముషీరాబాద్ వినోబానగర్?కు చెందిన సన్నీ అనే యువకుడు స్విగ్గీలో డెలివరీ బాయ్?గా పనిచేస్తున్నాడు. తన పని ముగించుకుని ఇంటికొచ్చే క్రమంలో పెద్ద ఎత్తున వరద రావడంతో బైక్?తో పాటు కొట్టుకుపోయాడు. హైడ్రా, అగ్నిమాపక శాఖ, పోలీసు సిబ్బంది ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రాజ్యసభ సభ్యుడు అనిల్?కుమార్? యాదవ్?

మిగతా 3లో

# రాజకీయ లబ్ధి కోసమే జగన్ ఎత్తులు

**- అన్నాచెల్లెలి వివాదాల్లో ఇరుక్కుపోయా**

**-ఎన్‌సీఎల్‌ఏటీని ఆశ్రయించిన విజయమ్మ**



**టి మీడియా, సెప్టెంబర్ 15, హైదరాబాద్ బ్యూరో:** చెల్లి షర్మిలతో ఉన్న దీర్ఘకాల వైరుధ్యాలు, రాజకీయ కలహాల కారణంగానే జగన్ నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేశారని తల్లి వైఎస్ విజయమ్మ పేర్కొన్నారు. అన్నాచెల్లెలి వివాదాల్లో తాను ఇరుక్కుపోయానని ఈ మేరకు చెన్నై నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ కు నివేదించారు. రాజకీయ మైలేజీ కోసమే జగన్ ఇదంతా చేస్తున్నారని వాపోయారు.ఎన్‌సీఎల్‌టీ హైదరాబాద్ బెంచ్‌ను జగన్ ఆశ్రయించడానికి కారణం చెల్లి షర్మిలకు, ఆయనకు మధ్య ఉన్న రాజకీయ కలహాలను పరిష్కరించుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదని తల్లి విజయమ్మ చెన్నైలోని ఎన్‌సీఎల్‌ఏటీకి నివేదించారు. అందుకోసమే సరస్వతి పవర్ లిమిటెడ్‌లో వాటాల బదలాయింపు, రిజిస్టర్‌లో వాటాదారుల పేర్ల మార్పుపై ఎన్‌సీఎల్‌టీ హైదరాబాద్ బెంచ్‌లో జగన్ పిటిషన్ దాఖలు చేశారని విజయమ్మ పేర్కొన్నారు. ఇద్దరూ తన పిల్లలు కావడంతో వారి

మిగతా 2లో

# యూరియా కోసం ఎవరూ అధైర్య పడవద్దు

**మండల వ్యవసాయ అధికారి మహేష్**



**టీ మీడియా,సెప్టెంబర్, 15:ఎండపల్లి:** రైతులు ఎవ్వరు కూడ యూరియా కోసం అధైర్య పడవద్దని మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్ తెలిపారు.మండలలో రైతులకు యూరియా ఇప్పటివరకు ప్రైవేట్ ఆగ్రోస్, సొసైటీ,ల ధ్వారా 1068 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.సోమవారం మండలంలో దాదాపు గా 110 మెట్రిక్ టన్నుల యూరియా అందించడం జరిగిందని, రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని రానున్న రోజుల్లో కూడా సరిపడా యూరియా సరఫరా చేస్తామని తెలిపారు.

## సంచార వాహనంతో మంచి ఉపాది ప్రారంభించిన శాసనసభ్యులు



**టీ మీడియా, సెప్టెంబర్ 15, ఓదెల:**ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చనకి ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల రూపాయలతో 60% సబ్సిడీతో మంజూరైన చేపల విక్రయ సంచార వాహనాన్ని సోమవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసం వద్ద రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం అని దాని ద్వారా సరఫరా సులభతరం అవుతుందని దీని ద్వారా చేపలు ఎక్కడ ఆర్డర్ పెట్టిన అక్కడికి తీసుకువెళ్ళి ఇచ్చే ప్రక్రియ ఈ వాహనం ద్వారా కొనసాగుతుందని ఈ తరుణంలో మంచి నాణ్యమైన చేపలు లబ్ధిదారులకు చేరుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య రంగానికి మరియు ముదిరాజ్ కులస్తులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. డిఆర్డిఏ ద్వారా అనేక వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం ఉందని దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్, డి ఆర్ డి అధికారి రవి, మత్స్య శాఖ అధికారి నరేష్ తో పాటు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల నూతన మెకానిక్ ల కమిటీ ఎన్నిక



**టీ మీడియా, సెప్టెంబర్ 15, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండల ఎలక్ట్రిషన్లు,మోటార్ మెకానిక్ ల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సింగరేణి కమ్యూనిటి హాల్ లో జరిగిన సమావేశంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ నూతన మండల కమిటీని అధ్యక్షులుగా భోగిళ్ళ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజావలి, కార్యదర్శిగా కేతిమల్ల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా కుమ్మరి నవ కిషోర్, కోశాధికారిగా వేములపల్లి కృష్ణ ప్రసాద్, ప్రచార కార్యదర్శులుగా కే. పృథ్వీరాజ్, షేక్ మజీద్ పాషా, యాకూబ్ పాషా, సలహా దారులుగా బొందల వెంకటేశ్వర్లు, భూక్య హుస్సేన్, పిట్టల నాగరాజు, %ాఖ%. మీరా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనున్నట్టు తెలిపారు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు,మోటార్ సైకిల్ మెకానికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎలక్ట్రీషియన్లు,మోటార్ సైకిల్ మెకానికులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి చేయూత

**టీ మీడియా, సెప్టెంబర్ 15, సింగరేణి (కారేపల్లి) :** అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు సోమవారం చేయూత నందించింది. కారేపల్లికి చెందిన తురక సర్వేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందాడు. 2000- 2001లో సర్వేశ్వరరావుతో కలిసి కారేపల్లిలో పదోతరగతి చదివిన మిత్రులు విషయం తెలుసుకోని వాట్సప్ వేదికగా నగదును సేకరించి రూ.14600 లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా సర్వేశ్వరరావుతో తమకు ఉన్న అనుబంధాన్ని స్నేహితులు గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో మిత్రులు జిట్టబోయిన శ్రీనివాసరావు, పెద్దమ్మ మల్లేష్, కేలోతు నరేష్, జూపల్లి వెంకటరమణ, షరీఫ్, జంగా మధు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

**అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం**

**టీ మీడియా, సెప్టెంబర్ 15, సింగరేణి (కారేపల్లి) :** ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెల్పటానికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టటంపై సోమవారం జర్నలిస్టులు కారేపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోని విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కొణిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు, ల్యైవ్ టెక్నీషియన్ లను పోలీసులు అడ్డుకొని అక్రమ కేసులు పెట్టడం విచారకరమన్నారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అని అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలిక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాదావత్ రాము, సహాయ కార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ పాత్రికేయులు ఏపూరి లక్ష్మీనారాయణ, అనంతారపు వెంకటాచారి, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కందుల ప్రసాద్, జంగా నరేష్, కేతిమల్ల సురేష్, జిట్టబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ ఆర్థికసాయం

**టీ మీడియా, సెప్టెంబర్ 15,సింగరేణి(కారేపల్లి)** :అనారోగ్యంతో మృతి చెందిన కారేపల్లి ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ ఆర్ధిక సాయం అందించారు. సోమవారం సర్వేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గౌసుద్దీన్ సర్వేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబానికి రూ.5వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు. సాయం అందించిన గౌసుద్దీన్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, తురక రాంబాబు, తురక నారాయణ, తురక రవి, తురక కోటి, బర్మావత్ కోటి, కుర్ర శ్రీనివాసరావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హనీట్రాప్‌కు కౌంటర్ హనీపాట్



**- తెలంగాణ పోలీసుల కొత్త ఆయుధం**

**టి మీడియా, సెప్టెంబర్ 15,హైదరాబాద్:**రకరకాల ప్రలోభాలకు లొంగే వారికి ఎరవేసేందుకు సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో నిత్యం ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో వలపు వల (హనీట్రాప్) ఒకటి. ప్రముఖుల సోషల్? మీడియాలో చిరునామాల్లో సేకరించి అందమైన యువతుల ఫొటోలను నిందితులు తమ ప్రొఫైళ్లగా పెట్టుకుని ముందుగా పరిచయం చేసుకుంటారు. అనంతరం శృంగార సంభాషణలతో ఆకట్టుకుంటూ తర్వాత డైరెక్ట్?గా న్యూడ్ కాల్స్ చేస్తూ ఎదుటి వారినీ అలానే మాట్లాడేలా చేస్తూ వాటిని సీక్రెట్?గా రికార్డు చేసి బయటపెడతామని బెదిరిస్తూ రూ.లక్షలు దోచుకుంటున్నారు.

**హనీపాట్ నెట్?వర్క్‌ను రంగంలోకి**

ఈ నేరగాళ్లను నియంత్రించేందుకు ట్రిపుల్ఐటీ హైదరాబాద్, తెలంగాణ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. హనీట్రాప్‌లో చిక్కుకుంటున్న వారిని రక్షించేందుకు హనీపాట్ పేరుతో ఓ నెట్?వర్క్?ను రంగంలోకి తీసుకువస్తున్నారు. రోజుకో పద్ధతిలో ప్రజల నుంచి రూ.లక్షలు కాజేస్తున్న సైబర్ నేరస్థులను ఆకర్షించడమే ఈ హనీపాట్ ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు మారువేషాల్లో వెళ్లి పట్టుకోవడం లాంటిదే ఇది. ఇందుకోసం ట్రిపుల్ఐటీలో ప్రత్యేకంగా సైబర్ హబ్‌ను ఏర్పాటుచేశారు. ఈ నెల 2 నుంచి ఈ హబ్ సేవలను ప్రారంభిస్తోంది.

ఆకర్షించేందుకు మాల్‌వేర్‌లు, ఈ-మెయిళ్లు : హనీపాట్ నెట్‌వర్క్ నకిలీ నెట్‌వర్క్‌లు సృష్టించి తప్పుడు ప్రొఫైళ్లు రూపొందించే నేరస్థులను ఆకట్టుకుంటుంది. ఇందుకోసం ట్రిపుల్ఐటీ పరిశోధకులు నకిలీ వెబ్‌సైట్లు, సర్వర్లు మొదలైన వాటిని తయారుచేస్తున్నారు. వాటి ద్వారా సైబర్ నేరస్థులను వేగంగా ఆకర్షించేందుకు మాల్‌వేర్‌లు, ఈ-మెయిళ్లు, వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని పంపుతారు. తమ లక్ష్యాల కోసం మాయగాళ్లు హనీపాట్‌లో వేరు వేరు వ్యక్తులు, సంస్థలను పరిచయం చేసుకోగానే సైబర్ భద్రత టీమ్స్? అప్రమత్తం అవుతాయి. నిందితుల చిరునామాలు, ఫోన్ నంబర్లు, మెయిల్ తెలుసుకుని అష్టదిగ్బంధం చేస్తాయి. వారు గతంలో చేసిన మోసాలపై ఆధారాలు సేకరించి పోలీసులు నిందితులను అరెస్టు చేస్తారు.

**ముంబయి, బెంగళూరు కేంద్రాలుగా**

సైబర్ నేరస్థులను అరెస్ట్ చేసేందుకు దిల్లీ పోలీసులు మహిళా కానిస్టేబుళ్ల, ఎస్సైలతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు సృష్టించి హనీపాట్‌ను ఇప్పటికే ప్రయోగిస్తున్నారు. మూడు నెలల క్రితం ఓ సైబర్ నేరస్థుడిని ఈ పద్ధతిలోనే అరెస్ట్ చేశారు. ముంబయి, బెంగళూరు కేంద్రాలుగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న సైబర్ నేరస్థులు, నైజీరియన్లను లక్ష్యంగా చేసుకుని అక్కడి పోలీసులు సైతం హనీపాట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ క్రమంలో నేరస్థులను పట్టుకునే ప్రక్రియలో హనీపాట్? కీలకంగా వ్యవహరించనుంది.

వేగంగా స్పందించి చర్యలు : హైదరాబాద్ పోలీసు యంత్రాంగం సైబర్ క్రైం, ఆర్థిక నేరాలు, మాదక ద్రవ్యాల కేసుల్లో నిందితులు ఎవరైనా వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటోంది. ఎంత క్లిష్టమైన కేసునైనా నిర్దిష్ట సమయంలో ఛేదించేందుకు కంట్రోల్? కమాండ్? సెంటర్?లోని కమ్యూనికేషన్? విభాగంతో పాటు అన్ని పోలీసు విభాగాలు కృషి చేస్తున్నాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ హైదరాబాద్? నగరాన్ని దేశంలోనే అగ్ర స్థానంలో నిలబెట్టేందుకు భాగ్యనగర పోలీసులు అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సవాళ్లు కూడా ఎదుర్కొక తప్పడం లేదు. కొత్త కొత్త సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. పలువురు ఉన్నతాధికారులు వాటి పరిష్కారం కత్తిమీద సామే అంటున్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**.టీ మీడియా, సెప్టెంబర్ 15,ఖమ్మంబ్యూరో:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఏఓ కె. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## 17న ఖమ్మంలో జరుగు సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం

**టి మీడియా, సెప్టెంబర్ 15, వైరాటౌన్**

ఆనాడు తెలంగాణ ప్రాంతంలో నిజాం సర్కార్ నియంతృత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో చారిత్రాత్మక పోరాటం జరిగిందని, ఆ పోరాట స్ఫూర్తితో నేడు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజలను విభజిస్తూ పరిపాలిస్తున్న పాలకులపై పోరాడాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) వైరా మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం వైరా బోడేపూడి భవనంలో పార్టీ మండల నాయకులు బాజోజీ రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్య వీరభద్రం మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని, విభజించు పాలించు సిద్ధాంతం అమలు చేస్తూ ప్రజలను విభజించి చీల్చి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 17న సాయంత్రం 5 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో భారీ సభ జరుగుతుందని, పార్టీ శ్రేణులు, వామపక్ష, ప్రజాస్వామ్యక వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు పార్టీ అఖిల భారత కార్యదర్శి ఎం.ఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) గ్రామ శాఖల ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, మేడా షరాబంది, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, వేంపటి రాజా, కారుమంచి జయరాజు, నర్వనేని చిన్న సత్యనారాయణ, షేక్ ఖాసిం, రామాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





## ఆన్లైన్ విధానంనుండి మినహాయించాలి

**సిఐటియు యూనియన్ డిమాండ్**

**టీ మీడియా, సెప్టెంబర్ 15,ఖమ్మం:** తెలాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం అనంతరం జిల్లా కలెక్టర్ కి,జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. . ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బి కృష్ణవేణి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే కొండలరావు, బి వేణు గోపాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని వీరయ్యతదితరులు పాల్గొని, రాష్ట్రవ్యాప్తంగా ఏఎన్ఎంలో ఆన్లైన్ విధానంతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని, అందరూ ఏఎన్ఎంలో 10 నుంచి 12 గంటల వరకు పని భారం పెరిగిందని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలా జీవితాలతో పబ్బం గడపవలసి వస్తుందని, కావున ఏఎన్ఎంలు అందరినీ ఆన్లైన్ విధానం నుంచి మినహాయించాలని కోరారు.ఏఎన్ఎం లకు 12 సంవత్సరాల ఇంక్రిమెంట్ లేదా ఎల్ హెచ్ వి ట్రైనింగ్ ఇవ్వాలని, రెండవ ఎనిమిలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని, మూడవ ఏఎన్ఎం లకు సకాలంలో జీతాలు ఇవ్వాలనిఏఎన్ఎంకు హెచ్ఐవి ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం లకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి తీర్ల రాణి, అనసూర్య, వరమ్మ,రచ్చ సీత, రెండవ భాగం వసంత, దాచేపల్లి అనిత, ధనలక్ష్మి, తదితరులు నాయకత్వం వహించారు.

## రిక్యూటర్ పోస్టులకు పీజీ కళాశాల విద్యార్థులు



**- అభినందించిన ప్రిన్సిపాల్**

**టీ మీడియా, సెప్టెంబర్ 15,ఖమ్మం:** జిల్లా కేంద్రంలోని ఐటి హబ్ లోని టెక్ స్కై కంపెనీ లో రీక్యూటర్ పోస్టులకు స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఇంటర్వ్యూలలో తమ కళాశాలలో ఎంబీఏ, ఎంకాం, ఎంఏ ఇంగ్లీష్ చదువుకున్న విద్యార్థులు హాజరుకాగా పోస్టులకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఇంగ్లీష్ విభాగం నుంచి విద్యార్థిని వల్లూరి సారిక, ఎం కామ్ నుంచి పంబుల అమూల్య, ఎంబీఏ విభాగం నుంచి షేక్ రుక్సానా, బింగి సాయికిరణ్ ఉన్నట్లు పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ తో పాటు ఎం కామ్, ఇంగ్లీష్ విభాగాల అధిపతులు డాక్టర్ టి గోపి, జి రమ, ప్లేస్మెంట్ అధికారిగా వ్యవహరించిన అధ్యాపకురాలు వనం లక్ష్మీ హరిత పాల్గొని వారిని అభినందించారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించి కళాశాలకు మరింత గుర్తింపు తేవాలని సూచించారు. ఎంపికైన వారిని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**టీ మీడియా, సెప్టెంబర్ 15,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జూల అండాలు, యార్లగడ్డ స్వరూప రాణి, అలియాబాద్ ప్రమీల గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే




**టి మీడియా, సెప్టెంబర్ 15, పినపాక ప్రతినిధి:** భారతదేశం గర్వించదగ్గ ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జరుపుకునే ఇంజనీర్స్ డే సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ సారథ్యంలో ట్వినింగ్ ప్రోగ్రామ్ గా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ బి రమేష్, విద్యుత్ శాఖ అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ బి ఉమారావు, సింగరేణి అసిస్టెంట్ మేనేజర్ జి మనోహర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సత్య, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ కె వంశీ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తుకు సరైన ప్రణాళిక మరియు లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేవరకు కష్టపడి చదవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అశ్వాపురం ప్రెసిడెంట్ ఎం సత్య ప్రకాష్, మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి సురేష్, సెక్రటరీ పి కృష్ణ, ట్రెజరర్ వి కిరణ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండి కుర్షిత్ అహ్మద్, బాబురావు, బి కిరణ్, ప్రభావతి,కన్నారావు వెంకటలక్ష్మి కుమారి లక్ష్మి వసంత తదితర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వాహనాన్ని అడ్డగించిన దివ్యాంగులు



**టి మీడియా, సెప్టెంబర్ 15 ,తొర్రూరు :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహబూబాబాద్ జిల్లా , పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో దివ్యాంగులు నినాదాలు చేస్తూ పెన్షన్ పెంపు కోసం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి విచ్చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వాహనానికి అడ్డు తిరిగి, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసి, దివ్యాంగులకు పెన్షన్‌ను వాగ్దానం చేసినట్లే రూ.4000 నుంచి రూ.6000కు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు, వితంతువులకు, ఇతర పెన్షన్ దారులకు రూ.2000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.4000 నుంచి రూ.6000 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 22 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలుగా పెన్షన్‌ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పెన్షన్ పెంచకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ, వీహెచ్‌పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న, వీహెచ్‌పీఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు జెల్ల ఉపేందర్ ఎమ్మార్పీఎస్ తొర్రూరు మండల ఇన్చార్జ్ మంద యాకమల్లు, విహెచ్పిఎస్ నాయకులు ధర్మారపు విష్ణు, జాటోత్ సుమన్, మల్సూరు రేణుక, రమ యాకమ్మ, సుశీల, సోమ్లీ రాజమ్మ, అస్లీ, ఇతర పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## ఖాదర్ ఖాన్ పార్థివ దేహానికి నివాళులు

### డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా సెప్టెంబర్ 15 వనపర్తి బ్యూరో** :వనపర్తి పట్టణం 14వ వార్డుకు చెందిన బట్టల షాప్ యజమాని ఖాదర్ ఖాన్ గుండెపోటుతో మృతి చెందిన విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీనాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.ఖాదర్ ఖాన్ లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.నివాళులర్పించినవారు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి పట్టణ 23 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందిమల్ల రాము ,కాలనీవాసులు నివాళులర్పించారు.